بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 04.10.2024 (Telugu)**

# అహ్‌జాబ్ యుద్ధ నేపథ్యంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన ప్రపంచ పరిస్థితులు, పాకిస్తాన్, బంగ్లాదేశంలోని అహ్మదీయుల కొరకు దుఆల పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 04.10. 2024 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَا إِلَٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ۔
بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ ۙ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. ప్రస్తుతం ఖుత్బాలలో అహ్‌జాబ్ యుద్ధ ప్రస్తావన కొనసాగుతుంది. అహ్‌జాబ్ యుద్ధం గురించి మరిన్ని వివరాలు ఇట్లు తెలుపబడినవి. అన్యారాధకులు కందకంను దాటినను వారికెలాంటి సఫలం లభించక, తీవ్రమైన ఓటమి ఎదుర్కోవలసి వచ్చినప్పుడు తామందరం కలిసి ఉదయం దాడి చేయాలనే ఏకాభిప్రాయానికి వచ్చిరి. కనుక ఉదయం అందరు కలిసి కందకంను చుట్టుముట్టిరి. కందకంను పదే పదే దాటడంతో పాటు బాణాలతో విపరీతమైన పోటీ జరిగెను. ముస్లింలు ఏదో ఒక నిర్లక్ష్యానికి పాల్పడాలని అవిశ్వాసులు ఎదురుచూస్తుండిరి. ఈ దాడులు, ప్రయత్నాలు కొంచెం కొంచెం సమయం వ్యవధిలో జరుగుతుండెను. ఇదే దశలో తుఫైల్ బిన్ నూమాన్ లేదా తుఫైల్ బిన్ మాలిక్ బిన్ నూమాన్‌ను వహ్‌షీ బిన్ హరబ్ చిన్న బర్ఛీతో దాడి చేసి హత్య (షహీద్) చేసెను. హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ (రజి) కు బాణం తగిలెను. తద్వారా వారు (రజి) గాయాలపాలై, కొద్ది రోజుల అనంతరం ఇదే గాయం వలన అమరులైరి.

ఇదే రోజు ముస్లింలు తీవ్రమైన పనిలో నిమగ్నమై ఉండిరి. దాడుల వలన నమాజ్ కూడ నిర్ణీత సమయంలో చదువుట కష్టమయ్యెను. ఆ రోజు ముస్లింలు నమాజులు చదివినారు కాని ఒక వరుస భయం, ఇబ్బందికర పరిస్థితిలో నమాజులు సలిపిరి. అస్ర్ సమయంలో ఘోరమైన దాడుల వలన అస్ర్ నమాజ్ చివరి నిమిషాలలో సలుపబడెను. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాశారు. అప్పటి వరకు సలాతె ఖౌఫ్ (భయంలో చదివే నమాజ్) పద్ధతి శాసనంలో అవతరించలేకుండెను. అందుకే వరుస దాడులు, పనుల వలన కేవలం ఒక్క నమాజ్ అనగా అస్ర్ నమాజ్ సమయం దాటిన తర్వాత సలుపబడెను. అనగా మగ్రిబ్‌తో కలిపి సలుపబడెను. కొన్ని కథనాల ప్రకారం కేవలం జుహ్ర్ మరియు అస్ర్ నమాజులు మాత్రమే సమయం దాటిన తర్వాత సలుపబడినవి.

నమాజులు నిర్ణీత సమయంలో చదవని విషయం గురించి హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు అన్‌హు ఇట్లు తెలిపిరి. దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు దీని వలన ఎంత బాధ కలిగిందనగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా అవిశ్వాసులను శిక్షించుగాక!

వారు మా నమాజులను వృధా చేశారు. దీని వలన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సద్గుణములు చాలా స్పష్టమైతాయి. ప్రపంచంలో వారికి అన్నిటికంటే ప్రియమైనది దైవ ప్రార్థన అని తెలుస్తుంది.

హకమ్ (పాలకుడు), అదల్ (న్యాయమూర్తి) అయిన మన పవిత్ర నాయకులు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం నమాజులు రాత్రి పూట సలుపబడినవని తెలిపే కథానాలన్నిటిని బలహీనమని నిర్ణయించారు. వారిట్లనిరి. నాలుగు (నమాజులను) ఒకేసారి కలిపి చదివినట్లు నమ్మదగ్గ ఏ ఒక్క హదీస్‌లో కూడ ప్రస్తావన లేదు. బుఖారి షరీఫ్ హదీస్ పుస్తక విశ్లేషణ అయిన ఫత్‌హుల్‌బారీ పుస్తకంలో ఇట్లు వ్రాయబడెను. అసలు విషయమేమనగా కేవలం ఒక్క అస్ర్ నమాజ్ మాత్రమే సాధారణ సమయం దాటిన తర్వాత సలుపబడెను. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సోమవారం, మంగళవారం మరియు బుధవారం జుహ్ర్ మరియు అస్ర్ సమయాల మధ్య వచ్చి తమ పై చద్దరును విప్పి చేతులు పైకి లేపి అహ్జాబ్‌ను శపించిరి. జాబిర్ (రజి) ఇట్లనిరి. మేము వారి సల్లల్లాహు అలైహి వసల్లం ముఖాన ఆనందంను గుర్తించాము. మరొక కథనంలో ఇట్లు గలదు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. “మీరు శత్రువుతో పోటా పడాలని కోరకండి! దేవునితో రక్షణను యాచించండి. కాని శత్రువు ఎదురు వచ్చినచో సహనం పాటించండి, స్వర్గం ఖడ్గాల నీడన ఉందని తెలుసుకోండి.” వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు దుఆ చేసిరి. “ఓ అల్లాహ్! ఓ గ్రంథంను పంపినవాడా! త్వరగా లెక్కలు తీసుకొనువాడా! నువ్వు సైన్యములను ఓడించుము! ఓ అల్లాహ్! వారికి పరాజయం అందించుము! వారికి విరుద్ధంగా మాకు సహాయమందించుము!” మరొక కథనంలో ఇంకో దుఆ ఇట్లు ప్రస్తావించబడెను. ఓ అల్లాహ్! నేను నీ ప్రతిజ్ఞ, వాగ్దానం ద్వారా నీ సహాయంను కోరుతున్నాను. ఓ అల్లాహ్! నువ్వు కోరినచో ఈ ప్రార్థన చేయబడదు.”

అబూసయీద్ ఖుద్రీ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో ఇట్లు వేడుకున్నాము. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! ప్రాణాలు పోయేటట్లున్నాయి. మేము పలుకవలసిన వాక్యాలేమైనా ఉన్నాయా? వారిట్లనిరి. అవును! ఇట్లు దుఆ చేయండి. “ఓ అల్లాహ్! మా లోపాలను కప్పిపుచ్చుము మరియు మా భయాన్ని దూరం చేయుము.”

యుద్ధం ఇలాగే భీకరంగా మారెను. మక్కా ఖురైష్‌లు, వారి మిత్రపక్ష తెగలు వరుస ముట్టడితో ఇబ్బందికి గురగుతుండెను. వీలైనంత త్వరగా త్వరగా నిర్ణయాత్మక దాడి చేసి, ముస్లింలను అంతమొందించ దలిచిరి. ఒక వైపు అవిశ్వాసుల నాయకులు ఇలా ప్రణాళిక సిద్ధం చేస్తుండిరి. కాని రెండవ వైపు అల్లాహ్ తఆలా వారి సంకల్పాలను నిర్వీర్యం చేయుటకు నిర్ణయించెను. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాశారు. ఈ యుద్ధంలో ముస్లింలతో పోరాడుతున్న ఘత్ఫాన్ తెగలలో ఒక వర్గమైన అష్జకు సంబంధించిన ఒక వ్యక్తి నుఐమ్ బిన్ మస్ఊద్ మనసులో ఇస్లాం స్వీకరించె ఉండెను. ఇతడు ఇస్లాం స్వీకరించిన విషయం అవిశ్వాసులకు తెలియకుండెను. కావున అతడు ఈ విషయంను సద్వినియోగం చేసుకుంటూ ఒక రోజు మదీనాకు చేరుకొని మొట్ట మొదట అతడు బనూ ఖురైజ వద్దకు వెళ్లెను. నుఐమ్‌కు బనూ ఖురైజ నాయకులతో అంతకుముందు నుండే సత్సంబంధాలుండెను. కావున

అతడు బనూ ఖురైజ నాయకులతో ఇట్లనెను. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తిరుగుబాటుకు పాల్పడి ఘత్ఫాన్, ఖురైష్‌లతో చేతులు కలిపి మీరు మంచి పని చేయలేదు. వారిద్దరు ఇక్కడ కొన్ని రోజుల అతిథులుగా ఉన్నారు. కాని ఇక్కడే ఉండాల్సినవారు. గుర్తుంచుకోండి! ఖురైష్, ఘత్ఫాన్ వెళ్తూ వెళ్తూ మిమ్ములను ముస్లిం దయాదాక్షిణ్యంలో వదిలి వెళ్తారు. కావున మీరు కనీసం ఖురైష్, ఘత్ఫాన్‌ల కొందరు వ్యక్తులను జామీనులుగా పెట్టుకోండి. తద్వారా మీతో మోసం జరగదనే నమ్మకం మీకు కలుగును. అనంతరం నుఐమ్ బిన్ మస్‌ఊద్ ఖురైష్ దగ్గరకు వెళ్ళి ఇట్లనెను. బనూఖురైజ మీతో భయపడుతున్నారు. అందుకే మీలోని కొందరు వ్యక్తులను తమ వద్ద బందీలుగా పెట్టుకోవాలని భావిస్తున్నారు. కాని ఎన్నటికి మీరిలా చేయకండి. ఇదే విధంగా బనూ ఘత్ఫాన్‌తో కూడ ఇతడు మాట్లాడెను. దైవికంగా జరిగినదేమనగా ముస్లింలపై ఏకకాలంతో దాడి చేయాలని ముస్లింలు అల్ప సంఖ్యాకులైనందున ఏదో ఒక చోట వారి వరుసలు తెగిపోవడంతో శత్రులువు సులభంగా మదీనాలో ప్రవేశించవచ్చని అదే రోజులలో ఖురైష్, ఘత్ఫాన్ సంకల్పిస్తుండిరి. ఈ ప్రతిపాదన మేరకు బనూఖురైజకు సందేశం పంపబడెను. అప్పుడు వారిట్లు సమాధానం పంపిరి. రేపు మాకు సబత్ (శనివారం పవిత్ర) రోజు అయినందున మేము దాడి చేయలేం. అయినను మీరు తమ కొంత మందిని మా వద్ద జామీనులుగా (బందీలుగా) పెట్టనంత వరకు మేము ఈ దాడులలో పాల్గొనలేము. ఈ విషయం తెలియగానే ఇరు వైపులలో నుఐమ్ మాట నిజమయ్యెను. ఇలా ఇరు పక్షాలలో తీవ్ర అపనమ్మకం వ్యాపించెను. బనూ ఘత్ఫాన్, ఖురైష్ ఇట్లు సమాచారం పంపిరి. మేము బందీలను పంపము, మీరు రాదలచుకున్నచో షరతులు లేకుండా రండి! ఘత్ఫాన్, ఖురైష్‌లు సదుద్దేశం కలిగి లేరని బనూ ఖురైజకు నమ్మకం కలిగెను. ఈ విధంగా నుఐమ్ ప్రణాళిక సఫలమయ్యెను.

అనంతరం ఒక రోజు దైవ నిర్ణయం ముస్లింల హితం కొరకు తీవ్ర గాలి రూపంలో వచ్చెను. దీని కొన్ని వివరాలు ఇట్లు గలవు. ఒక రోజు తీవ్ర చలి ఉండగా అల్లాహ్ తఆలా ఎంతో వేగమైన గాలిని పంపెను. తద్వారా అవిశ్వాసుల కుండలు పడిపోయి, పాత్రలు క్రింద పడిపోయెను. ఈ గాలి వలన అవిశ్వాసుల కండ్లు మూసుకుపోయినవి, వారిలో బలహీనత, పిరికితనం ప్రవేశించెను. తద్వారా అన్యారాధాకులు పరాజయం పాలైరి.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఈ భీకర గాలి వివరాలను తెలిపిన తర్వాత ఇట్లు వ్రాశారు. సుదీర్ఘ ముట్టడి బాధతో పరస్పరం అపనమ్మక చేదు అనుభవాలతో, అపోహలతో నిండిన అవిశ్వాసుల మనసులు అప్పటికే నీరసమగుతుండెను. ఈ గాలి వలన వారు తీవ్ర భయాందోళనకు గురై నిలదొక్కుకోలేకపోయారు. సూర్యోదయం కంటే ముందే మదీనా పరిసరాలలో అవిశ్వాసులు కనిపంచ కుండా పరారైరి.

గాలి తీవ్రమైనపప్పుడు అబూసుఫ్యాన్ చుట్టుప్రక్కల ఖురైష్ నాయకులను పిలిచి ఇట్లనెను. మన కష్టాలు పెరుగుతూపోతున్నవి. కావున ఇంకా ఇచట ఆగుట సమంజసం కాదు. కావున మనం తిరిగి వెళ్లిపోవుటయే మేలు. నేను మాత్రం వెళ్ళిపోతున్నాను. ఇలా చెప్పిన తర్వాత అతడు తన మనుషులను తిరిగి వెళ్ళాలని ఆదేశించెను. అనంతరం అతడు ఒంటెపై సవారి అయ్యెను. కాని భయాందోళన

ఎంతగా ఉండెననగా ఒంటె తాళ్ళు విప్పుటయే మరచి పోయెను. సవారి అయిన తర్వాత ఒంటె కదలక పోవడంతో అతనీ విషయంను అర్థం చేసుకొనెను. అప్పుడు కాస్త అసహనంతో అబూజహల్ కుమారుడు ఇక్రమ ఇట్లనెను. అబూసుఫ్యాన్! నువ్వు సైన్యాధికారివి, సైన్యంను విడిచి పెట్టి పారిపోతున్నావా! నీకు సైన్యం పట్ల శ్రద్ధ లేదా! ఇందుకు అబూసుఫ్యాన్ కొంత పశ్చాత్తాపానికి గురై ఒంటె దిగి ఇట్లనెను. నేను వెళ్లను కాని మీరు త్వర త్వరగా సన్నద్ధం కండి! బయలు దేరు విషయం ఇతర తెగలకు తెలుస్తున్న కొద్ది వారు కూడ వేగంగా తిరుగు ప్రయాణానికి సన్నాహాలు చేసుకొనసాగిరి. బనూ ఖురైజ కూడ తమ కోటలకు తిరిగి వెళ్లిపోయిరి. వారితో పాటు బనూ నజీర్ నాయకుడు హుయ్యి బిన్ అఖ్తబ్ కూడ వారి కోటలకు వెళ్ళెను. సూర్యోదయం కంటే ముందే మైదానం మొత్తం ఖాళీ అయ్యెను. తీవ్ర ఆశ్చర్యం కలిగించే ఈ తక్షణ మార్పు వలన ఓటమికి చేరువలో ఉన్న ముస్లింలు అనూహ్యంగా విజయులుగా మారిరి.

అవిశ్వాసుల ఓటమి వార్త దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగానే వారు సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలిపి ఇట్లనిరి. ఇది మన ప్రయత్నాల ఫలితం కాదు. కేవలం అల్లాహ్ తఆలా కృపానుసారం సంభవమైంది. అతడు తన కరుణతో అవిశ్వాసుల సమూహాన్ని ఓటమికి గురి చేసెను. దీని తర్వాత అవిశ్వాసులు పారిపోయిన వార్త ముస్లింలందరికి తెలిసినది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మిగతా వివరాలు తర్వాత ప్రస్తావింతును. ఇన్‌షాఅల్లాహ్.

ప్రపంచ ప్రస్తుత పరిస్థితుల కొరకు దుఆల పిలుపునిస్తు హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రపంచ పరిస్థితులు అందరికి తెలిసినవే. రోజు రోజుకు క్షీణిస్తున్నాయి. వీరు వినాశనం వైపు వెళ్తున్నారు. అమెరికా, పెద్ద శక్తులు న్యాయంగా వ్యవహరించాలని కోరుకోవడం లేదు. యుద్ధం మరింత విస్తృతం అవుతుంది. ఇందుకు మనం అల్లాహ్ తఆలాతో సంబంధం కలిగి ఉండవలెను. దుఆల వైపు చాలా శ్రద్ధ వహించ వలసి ఉంది. ఇటు వైపు ప్రతి అహ్మది దృష్టి సారించవలసిన అవసరమున్నది. పాకిస్తాన్‌లో అహ్మదీయుల పరిస్థితులు మరింత క్షీణిస్తున్నాయి. వారి కొరకు కూడ దుఆ చేయండి. బంగ్లాదేశ్ అహ్మదీయుల పరిస్థితుల కొరకు కూడ దుఆ చేయండి. వారి కొరకు కూడ చాలా కఠిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. అల్లాహ్ తఆలా అందరిని కరుణించి, అనుగ్రహించుగాక!

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ۔ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ۔ وَنَشْهَدُ اَنْ لَّا اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ۔ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ۔ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*